**169వ అధ్యాయం**

# ١٦٩ - بَابُ إِعَانَةِ الرَّفِيقِ

## తోటి ప్రయాణీకులకు సహాయం చేయటం

في الباب أحاديث كثيرة تقدمت كحديث: «وَاللهُ في عَوْنِ العَبْدِ مَا كانَ العَبْدُ في عَوْنِ أَخِيهِ». وحديث: «كلُّ مَعْرُوفٍ صَدَقَةٌ» وَأَشْبَاهِهِمَا.

ఈ అధ్యాయానికి సంబంధించిన హదీసులు కొన్ని ఇంతకు ముందు కూడా వచ్చాయి. ఉదాహరణకు : దాసుడు తోటి దాసునికి సహాయం చేస్తున్నంతకాలం దేవుడు అతనికి సహాయం చేస్తుంటాడు" అనే హదీసు (247వ హదీసు) "ప్రతి మంచి పని పుణ్యమే" నన్న హదీసు (134వ హదీసు) మొదలగునవి. మరికొన్ని హదీసుల్ని ఇక్కడ పేర్కొనడం జరుగుతోంది.

٩٦٩ - وعن أبي سعيد الخُدْرِيِّ رَضيَ اللهُ عنهُ قال: بَيْنَما نَحْنُ في سَفَرٍ إذ جَاءَ رَجُلٌ عَلى رَاحِلَةٍ لهُ، فَجَعَلَ يَصْرِفُ بَصَرَه يَمِيناً وَشِمَالاً، فقالَ رسولُ اللهِ ﷺ: «مَنْ كانَ مَعَهُ فَضْلُ ظَهْرٍ؛ فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا ظَهْرَ لهُ، وَمَنْ كَانَ لَهُ فَضْلُ زَادٍ؛

969. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(రజి) కథనం : మేమొక ప్రయాణంలో ఉండగా ఒక వ్యక్తి మా దగ్గరికి తన వాహనం మీద వచ్చాడు. వచ్చీరాగానే అతను కుడి ఎడమల వైపు చూడ సాగాడు. అప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు : ఎవరి దగ్గర యినా అదనంగా మరో వాహనం ఉంటే, వారు దాన్ని అసలు వాహనమే లేనివారికి పరోపకార భావంతో ఇచ్చి వేయాలి. ఎవరి దగ్గరయినా అవసరానికి మించి ప్రయాణసామగ్రి ఉంటే, వారు అసలు ప్రయాణసామగ్రి లేనివారికి దాన్ని పరోపకార భావంతో ఇచ్చి వేయాలి."

ఆ సందర్భంలో ఆయన ఇంకా ఎన్నో రకాల సొమ్ముల గురించి ప్రస్తావించి,

فَلْيَعُدْ بِهِ عَلى مَنْ لا زَادَ لَهُ» فَذَكَرَ مِنْ أَصْنافِ المالِ ما ذَكَرَهُ، حَتى رَأَيْنا أَنَّهُ لا حَقَّ لأحَدٍ مِنا في فَضْلٍ. رواه مسلم.

అలాగే చెప్పారు. ఆ మాటలు వింటుంటే మా అదనపు సొమ్ము మీద మాకు అసలు హక్కు లేదేమోనని పించింది మాకు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని సంప్రాప్త వస్తువుల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ రోజుల్లో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలే స్వయంగా ప్రజలకు ఆర్థిక సహాయం చేస్తామని వెంటపడుతున్నాయి. ఇన్సూరెన్స్, హౌస్ బిల్డింగ్, ఫైనాన్స్ మొదలగు వాటికి సంబంధించిన ఆర్థిక సంస్థల రుణమేళాలు సర్వత్రా మార్మోగిపోతున్నాయి. కానీ ఇవన్నీ పేరుకు మాత్రమే సహాయ సంస్థలు. వాస్తవానికి వీటి ఆర్థిక విధానాలు పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పిచేసి, ధనికుల జేబులు నింపే విధంగా ఉంటాయి. దీనికి విరుద్ధంగా ఇస్లాం ధర్మం చిత్తశుద్ధితో కూడిన పరస్పర సహకారభావాన్ని పెంపొందిస్తోంది. ఎవరి దగ్గరయినా అవసరానికి మించిన వస్తువేదయినా ఉంటే దాన్ని సమాజంలోని నిరుపేదలకు, అభాగ్యజీవులకు కేవలం పరోపకార భావంతో, ప్రతిఫలాన్ని ఆశించకుండా ఇచ్చివేయాలని ఆదేశిస్తోంది. చట్టరీత్యా ఇదో నైతిక ఆదేశమే. కాని ముస్లింలు గనక తామందరూ ఒకే శరీర భాగాల్లాంటి వారమన్న ఐక్యతా భావాన్ని పుణికిపుచ్చుకున్నప్పుడు ఈ నైతిక ఆదేశం కూడా ఎన్నో అనూహ్యమైన సామాజిక సత్పరిణామాలకు దారితీస్తుంది. అంతేకాదు, ఈ నైతిక ఆదేశాన్ని నిర్వర్తించినప్పుడే మానవుల విశ్వాసం పరిపూర్ణమవుతుంది. అంచేత నైతిక పరిపూర్ణతను కోరుకోనివారు ఈ నైతిక ఆదేశం పట్ల అశ్రద్ధ వహించినా, విశ్వాస పరిపూర్ణత కోసం తాపత్రయపడే సజ్జనులు మాత్రం దీన్ని ఏ దశలోనయినా నిర్లక్ష్యం చేయలేరు.

٩٧٠ - وعَنْ جابرٍ رضيَ اللهُ عنهُ، عَنْ رسولِ اللهِ ﷺ، أَنَّهُ أَرادَ أَنْ يَغْزُوَ، فقال: يَا مَعْشَرَ المُهَاجِرِينَ وَالأَنْصارِ! إنَّ مِنْ إخْوَانِكُمْ قَوْماً، لَيْسَ لَهُمْ مَالٌ، وَلا عَشِيرَةٌ، فَلْيَضُمَّ أَحَدُكُمْ إلَيْهِ الرَّجُلَيْنِ، أَوِ الثَّلاثَةَ، فَمَا لأَحَدِنَا مِنْ ظَهْرٍ يَحْمِلُهُ إلا

970. హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి యుద్ధం చేయాలనుకున్నప్పుడు (ప్రజల మధ్య) ఈ విధంగా ప్రకటించారు : ముహాజిర్లారా! అన్సార్లారా! మీ సోదరుల్లో కొంతమంది దగ్గర ధనం లేదు. వారికి 'నా' అన్నవారెవరూ లేరు. కనుక మీలోని ప్రతి ఒక్కరూ తమ వెంట ఇద్దర్నిగాని, ముగ్గుర్నిగాని, (తమ వాహనాల మీద ఎక్కించుకొని) బయలుదేరండి.

ఆ ప్రకటన విన్న తర్వాత (యుద్ధానికి బయలుదేరినప్పుడు) మాలోని వాహన

عُقْبَةٌ كَعُقْبَةِ، يَعْنِي: أَحَدهم. قال: فَضَمَمْتُ إِليَّ اثْنَيْنِ أَوْ ثَلاثَةً مَا لِي إِلَّا عُقْبَةٌ كَعُقْبَةِ أَحَدِهِمْ مِنْ جَمَلِي. رواه أبو داود.

దారులందరూ తమ వాహనాలపై ఒకరి తర్వాత మరొకరు ఎక్కి ప్రయాణించ సాగారు. (అంటే ప్రతి వాహనందారుడు తన వెంట ఇద్దర్నిగాని ముగ్గుర్నిగాని తీసుకొని బయలుదేరాడు. వాళ్ళందరూ ఒకరి తర్వాత మరొకరు వంతుల వారీగా వాహనం మీద ఎక్కిపోయేవారు).

ఆ సమయంలో నేను కూడా ఇద్దర్నో లేక ముగ్గుర్నో నా వాహనం మీద తీసు కెళ్ళాను. ప్రయాణంలో నా ఒంటెమీద నా వంతు కూడా వారిద్దరి వంతులాగే గడిచేది. *(అబూ దావూద్)*

*(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)*

٩٧١ ـ وعنه قال: كانَ رسولُ اللهِ ﷺ يَتَخَلَّفُ في المَسِيرِ، فَيُزْجِي الضَّعِيفَ وَيُرْدِفُ وَيَدعُو له. رواه أبو داود بإسناد حسن.

971. హజ్రత్ జాబిర్ (రజి) గారే చేసిన కథనం : దైవప్రవక్త (సల్లం) ప్రయా ణంలో నడిచినప్పుడు అందరికన్నా వెనుక ఉండి బలహీనులకు ఊతమిచ్చి నడిపించేవారు. లేదా వారిని వాహనం మీద తన వెనుక కూర్చోబెట్టుకునేవారు. వారికోసం (దైవాన్ని) ప్రార్థించేవారు.

*(అబూ దావూద్ - హసన్)*

*(సుననె అబూ దావూద్‌లోని జిహాద్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సైనికాధికారి లేక ఒక బృందానికి నాయకుడైనవాడు అందరికంటే ముందు కాకుండా అందరికంటే వెనుక బయలుదేరాలని పై హదీసు ద్వారా బోధపడుతోంది. నాయకుడు వెనుక ఉంటే బలహీనులకు దన్నుగా ఉంటాడు. వనరులు, ఆయుధాలు లేనివారికి వనరులు, ఆయుధాలు సమకూర్చగల్గుతాడు. లేదా కనీసం వారికోసం ప్రార్థన అయినా చేయగల్గుతాడు. ఎందుకంటే నాయకుని ప్రార్థన ఫలితంగా అనుచరుల అవసరాలు తీరటంలోనూ ఆశ్చర్యం లేదు. అయితే పరిస్థితుల అవసరాన్ని బట్టి ఈ పద్ధతిని మార్చుకోనూవచ్చు. కొన్ని సందర్భాల్లో నాయకుడు ముందు ఉండటం సమంజసంగా ఉంటుంది. మరికొన్ని సందర్భాల్లో వెనుక ఉండటం సముచితంగా ఉంటుంది. నాయకుడు ఈ విషయంలో విజ్ఞతతో వ్యవహరించాలి.